30న యువ కళాకారుల ఎంపిక

జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటేశ్వర్‌రావు

ఇబ్రహీంపట్నంరూరల్, సెప్టెంబర్ 26 : 28వ జాతీయ యువజనోత్సవాలను పురస్కరించుకుని ఈ నెల 30న యువ కళాకారుల ఎంపికను నగరంలోని సరూర్‌నగర్ ఇండోర్‌స్టేడియంలో నిర్వహిస్తున్నట్లు జిల్లా, యువజన, క్రీడల అధికారి వెంకటేశ్వర్ రావు గురువారం తెలిపారు. ఇండోర్‌స్టేడియంలో ఉదయం 9 నుంచి ఈ ఎంపిక ప్రక్రియ జరుగుతుందని, 15 నుంచి 29 సంవత్సరాల మధ్య వయస్సుగల యువతీ యువకులు అర్హులని తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రథమస్థానం పొందిన కళాకారులను రాష్ట్రస్థాయిలో పాల్గొనేందుకు పంపనున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన వారు జనవరి 12 నుంచి 16వరకు జరిగే జాతీయస్థాయి యువజనోత్సవాల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ యువజనోత్సవాల్లో జానపథ సంగీతం(గ్రూప్), జానపథ సంగీతం, జానపథ నృత్యం(గ్రూప్), జానపథ నృత్యం, కథ రచన, పెయింటింగ్, వక్తృత్వ పోటీలు, కవిత్వం, సైన్స్ మేళా, తదితరవి నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శనలో పాల్గొనేందుకు యువతీయువకులు ఈ నెల 29లోపు పేరు, వయస్సు, పుట్టిన తేదీ, ఆధార్, అడ్రస్, ఫోన్‌నంబర్, ప్రదర్శనపేరు మొదలగు వివరాలతో (dysorangareddy@gmail.com) ఈమెయిల్ చేయాలన్నారు. లేదా జిల్లా యువజన క్రీడల అధికారి కార్యాలయం, ఇండోర్ స్టేడియం, సరూర్‌నగర్‌లో స్వయంగా వచ్చి నమోదు చేయించుకోగలరని, మిగిలిన వివరాలకు ఫోన్: 9849909077కు సంప్రదించాలని ఆయన కోరారు.

ఓయూలో ఫార్మా జాబ్ మేళా

సిటీబ్యూరో, సెప్టెంబర్ 26(నమస్తే తెలంగాణ): ఉస్మానియా యూనివర్సిటీలో ఈ నెల 30న ఫార్మసీ రంగంలోని పలు ఉద్యోగాల కోసం జాబ్ మేళా నిర్వహిస్తున్నట్టు యూనివర్సిటీ ఎంప్లాయిమెంట్ ఇన్ఫర్మేషన్ అండ్ గైడెన్స్ బ్యూరో డిప్యూటీ చీఫ్ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

పోరాట యోధురాలు ఐలమ్మ

పలు ప్రాంతాల్లో ఘనంగా జయంతి .. నివాళులర్పించిన అధికారులు

వికారాబాద్ కలెక్టరేట్‌లోని సమావేశ హాల్‌లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్, సుధీర్, తదితరులు



రంగారెడ్డి కలెక్టరేట్‌లో చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన జిల్లా రెవెన్యూ అధికారిణి సంగీత, తదితరులు

వికారాబాద్, సెప్టెంబర్ 26 : చాకలి ఐలమ్మ గొప్ప పోరాట యోధురాలని, ఆమె ఆశయాలను ప్రతిఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సమావేశం హాల్‌లో వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు) సుధీర్‌తో కలిసి ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ ముఖ్య భూమిక పోషించారన్నారు. తెలంగాణ పౌరుషాన్ని, త్యాగాన్ని భావితరాలకు అందించి ఉద్యమ స్ఫూర్తిని రగిల్చిన గొప్ప పోరాట యోధురాలు అని కొనియాడారు. ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అధికారికంగా జరపడం సంతోషాన్ని కలిగిస్తున్నదని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి ఉపేందర్, వ్యవసాయ అధికారి మోహన్‌రెడ్డి, సివిల్ సప్లయ్ అధికారి మోహన్‌బాబు, ఈఈపీఆర్ ఉమేశ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

యాలాలలో..

యాలాల : ఉద్యమ స్ఫూర్తికి నిలువెత్తు నిదర్శనం చాకలి ఐలమ్మ అని సబ్ కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్ కొనియాడారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బందితో కలిసి ఆమె ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. పట్టణంలోని విజయ విద్యాలయ పాఠశాల చౌరస్తాలో రజక సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్‌రెడ్డి, ఆర్బీఓఎల్ సీఈవో శ్రీనివాస్‌రెడ్డి నివాళులర్పించారు.

వీరవనిత చాకలి ఐలమ్మ..

ఇబ్రహీంపట్నంరూరల్, సెప్టెంబర్ 26 : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీరవనిత చాకలి ఐలమ్మ అని జిల్లా రెవెన్యూ అధికారి సంగీత అన్నారు. గురువారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ భవనంలోని వెనకబడిన తరగతుల సంక్షేమశాఖ కార్యాలయంలో బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

తాండూరులో ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ ఉమాశంకర్‌ప్రసాద్, నాయకులు

అనంతరం ఆమె మాట్లాడుతూ.. వీరనారి చాకలి ఐలమ్మ పేద కుటుంబంలో పుట్టిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలని, నిజాం పాలన సమయంలో విస్నూరు దేశ్‌ముఖ్‌కి వ్యతిరేకంగా హక్కులపై పోరాటం చేసిందని, దోపిడీ, పీడనలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధురాలు అని అన్నారు. ఐలమ్మ ధైర్యం, తెగువ చూపుతూ రాజాకార్ల గుండెల్లో భయం పుట్టించిందని తెలిపారు. భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత అని అన్నారు. నేటి మహిళా లోకం ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు గొరిగె మల్లేశ్, కలెక్టరేట్ ఏఓ సునీల్, బీసీ వెల్ఫేర్ అధికారి కేశవ్, తెలంగాణ రజకవృత్తిదారుల సంఘం జల్లి కమిటీ ఉపాధ్యక్షుడు మల్లేశ్, జిల్లా అధ్యక్షుడు నర్సింహ, నాగేశ్, బాలరాజు, శ్రీనివాస్, నవీన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

తాండూరు రూరల్, సెప్టెంబర్ 26 : విద్యార్థులకు గుణాత్మక విద్యతోపాటు నాణ్యమైన భోజనం అందించాలని తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ అన్నారు. గురువారం పట్టణ సమీపంలోని తెలంగాణ గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలలోని వంటశాలలో వండిన భోజనం, కూరగాయలను పరిశీలించా రు. అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. ఆయన మాట్లాడుతూ .. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు.. విద్యార్థులకు గుణాత్మక విద్యను అందించేందుకు కృషి చేయాలని సూచించారు. అదే విధంగా పాఠశాల తరగతి గదులను తిరిగి పరిశీలించారు.

తెలంగాణ గురుకుల పాఠశాలలో విద్యార్థినులతో మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్

ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

వికారాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్

వికారాబాద్, సెప్టెంబర్ 26 : జిల్లాలో ఓపెన్ ఎస్ఎస్సీ, ఇంటర్ పరీక్షలు అక్టోబర్ 3 నుంచి 9 వరకు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ అధికారులను ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ చాంబర్‌లో విద్యాశాఖ, సంబంధిత అధికారులతో పరీక్షల నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో రెండు పరీక్షా సెంటర్లు ఏర్పాటు చేశారని, పదో తరగతికి సంబంధించి జడ్పీ హెచ్ఎస్ బాలుర పాఠశాల వికారాబాద్ సెంటర్‌లో 166 మంది, ఇంటర్మీడియట్‌కు సంబంధించి జడ్పీహెచ్ఎస్ బాలికల స్కూల్ వికారాబాద్ సెంటర్‌లో 150 మంది పరీక్ష రాస్తున్నారని తెలిపారు. ఉదయం 9:30 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, మరుగుదొడ్లు , విద్యుత్ సదుపాయం ఏర్పాటు చేయాలన్నారు. సెంటర్ల దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయించాలని సూచించారు. పరీక్షలో ఎలాంటి కాపీయింగ్ జరగకుండా బందోబస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్షల నిర్వహణకు సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లకు శిక్షణ ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థులను పరీక్షా కేంద్రాలకు చేరవేసేందుకు ఆర్టీసీ బస్సులు సిద్ధంగా ఉంచాలని, 9 గంటల లోపు అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. అభ్యర్థులు వారి హాల్ టికెట్లను ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష జరిగిన సమయంలో ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తీసుకురాకూడదని, పరీక్షలు పూర్తయ్యే వరకు గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు మెడికల్ కిట్స్‌తో అందుబాటులో ఉండి వైద్య సేవలు అందించాలన్నారు. ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా పరీక్షలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా రెవెన్యూ, విద్య, వైద్య, పోలీసు శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. సమావేశంలో డీఈవో రేణుకాదేవి, ఎలక్ట్రిసిటీ ఎస్ఈ సంజీవ్‌రెడ్డి, ఆర్టీసీ మేనేజర్ అరుణ, అధికారులు పాల్గొన్నారు.

సాగు చేసిన పంటలను ఆన్‌లైన్ చేయించుకోవాలి

జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రెడ్డి

బషీరాబాద్, సెప్టెంబర్ 26 : రైతులు సాగు చేసిన అన్ని పంటలను తప్పకుండా ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి మోహన్‌రెడ్డి సూచించారు. మండల పరిధిలోని కుప్పన్‌కోట్ గ్రామంలోని పంట నమోదు ప్రక్రియను గురువా రం ఆయన పరిశీలించారు. ఏఈవోలు ఆన్‌లైన్‌లో నమోదు చేసిన పంట వివరాలు కరెక్టా .. కాదా అనేది చెక్ చేశారు. గ్రామంలోని రైతులు సాగు చేసిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పంటలపై ఎక్కువ మోతాదుగా మందులు పిచికారీ చేయవద్దన్నారు. వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలన్నారు. అనంతరం కాశీంపూర్ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎరువులు, మందుల దుకాణాన్ను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్‌ను, ధరల పట్టికను చెక్ చేశారు. కాలం చెల్లిన మందులను రైతులకు విక్రయించ వద్దని, అధిక ధరలకు మందులను, ఎరువులను అమ్మకూడదని దుకాణం యజమానికి సూచించారు. డీఏవో వెంట ఏవో సూర్యప్రకాశ్, ఏఈవో విజయ్ ఉన్నారు.

ఫోన్‌లో పంట నమోదు వివరాలు చెక్ చేస్తున్న డీఏవో మోహన్‌రెడ్డి

పత్తి పంటను పరిశీలిస్తున్న తాండూరు ఏరువాక కో-ఆర్డినేటర్ లక్ష్మణ్, పరిగి ఏడీఏ లక్ష్మీకుమారి, తదితరులు

నీరు నిల్వ ఉండే పొలాల్లోనే వడ తెగులు ఎక్కువ

పరిగి, దోమ మండలాల్లో క్షేత్రస్థాయిలో పంటల పరిశీలన

రైతులకు పలు సూచనలు చేసిన వ్యవసాయ శాస్త్రవేత్తలు

పరిగి/దోమ, సెప్టెంబర్ 26 : నీరు నిల్వ ఉండే పొలాల్లోని పంటలకు వడ తెగులు సోకే అవకాశం ఉంటుందని.. దీని నివారణకు లీటరు నీటికి మూడు గ్రాముల కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా ఒక గ్రాము కార్బెండిజమ్ మిశ్రమాన్ని మొక్క మొదళ్ల వద్ద పోయాలని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయ ఏరువాక కేంద్రం తాండూరు కోఆర్డినేటర్ లక్ష్మణ్, శాస్త్రవేత్త యమునలు అన్నారు. ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న పత్తి, కంది, వరి, తదితర పంటలను గురువారం దోమ మండల పరిధిలోని బుద్లాపూర్, బ్రహ్మణపల్లి, దిర్సంపల్లి గ్రామాల్లో, పరిగి మండలంలోని పలు గ్రామాల్లో వారు పర్యటించి.. పంటలను పరిశీలిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారీ వర్షా లు కురిసిన వెంటనే పొలాల్లో నిలువ ఉన్న నీటిని తొలగించిన తరువాత పంటలకు ఎకరాకు 20 కిలోల యూరియా, 15 కిలోల పొటాష్‌ను మొక్కలకు అందించాలని రైతులకు సూచించారు. అధిక వర్షాల కారణంగా వరి పొలాల్లో పైర్లు పసుపు రంగులోకి మారుతాయని, దీని నివారణకు పైపాటుగా నత్రజని ఎరువులను వేసుకోవడం వల్ల నివారించవచ్చన్నారు. అధిక వర్షాలు కురిసిన సమయంలో రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు తీసుకొ ని తమ పంటలను కాపాడుకోవాలని సూచించారు. పత్తి పంటలో నీరు నిలువ ఉండేప్రాంతాల్లో వడ తెగులును గమనించవచ్చని, వ్యాధి సోకిన మొక్కల ఆకులు వాడిపోవడం, మొక్కలు ఎండిపోవడం, మొక్కల ఆకుల రంగు మారడం దీని లక్షణాలన్నారు. కందిలో ఎండు తెగులు అధికంగా ఉండడం గమనించామని, దీని లక్షణాలు కొన్ని మొక్కల్లో ఆకులు పసుపు రంగులోకి మారడం , వాలిపోవడం ఉంటుందని తెలిపారు. దీనిని నియం త్రించడానికి ట్రైకోడెర్మా విరిడీ లేదా మెటలాక్సిల్‌తో విత్తనశుద్ధి చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పరిగి ఏడీఏ డీఎస్ లక్ష్మీకుమారీ,పరిగి, దోమ మండలాల వ్యవసాయాధికా రులు రజిత, ప్రభాకర్‌రావు, విస్తరణాధికారులు విజయలక్ష్మి, బాబ్యానాయక్, శ్రవణ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు.

కులకచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి

జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఫల్వన్‌కుమార్

కులకచర్ల, సెప్టెంబర్ 26 : కులకచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని వికారాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఫల్వన్ కుమార్ అన్నారు. గురువారం కులకచర్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జాతీయ నాణ్యతా ప్రమాణాల రాష్ట్ర కన్సల్టెంట్ విజయలక్ష్మితో కలిసి ఆయన పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత సంవత్సరం జాతీయ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తీర్చిదిద్దడం కారణంగా ఉత్తమ పీహెచ్‌సీగా అవార్డు అందుకుందని అన్నారు. ఈ సంవత్సరం కూడా ఉత్తమ అవార్డు దక్కించుకునేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేషెంట్లకు అందించే సేవలు, రికార్డుల నిర్వహణ, నీటి లభ్యత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాల పరిశుభ్రత, సిబ్బంది హాజరునమోదు వంటి వాటిని పరిశీలించి ఏవైనా లోపాలు ఉంటే వాటిని సరిదిద్దుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్‌వోలు డాక్టర్ జీవరాజ్, డాక్టర్ రవీంద్రయాదవ్, కులకచర్ల మండ ల వైద్యాధికారి డాక్టర్ వాజియుద్దీన్, శ్రీనివాసులు, సీహెచ్‌వో సిరాజుద్దీన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

కుక్కల బెడద నివారణకు జనన నియంత్రణ కేంద్రాలు

జిల్లా పశువైద్యాధికారి డా.సదానందం

కొడంగల్, సెప్టెంబర్ 26 : కుక్కల బెడద నివారణకు ప్రత్యేకంగా జనన నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేసి శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు జిల్లా పశువైద్యాధికారి డా.సదానందం పేర్కొన్నారు. గురువారం స్థానిక పశువైద్య ఆసుపత్రిలో జనన నియంత్రణ కేంద్రాన్ని మున్సిపల్ చైర్మన్ జగదీశ్వర్‌రెడ్డి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా పశువైద్యాధికారి మాట్లాడుతూ.. జిల్లా పరిధిలో కొడంగల్‌తో పాటు వికారాబాద్, పరిగి, తాండూరు ప్రాంతాల్లో జనన నియంత్రణ కేంద్రాలను ఏర్పాటు చేసి కుక్కలకు పిల్లలు పుట్టకుండా శస్త్రచికిత్సను చేస్తున్నట్లు పేర్కొన్నారు. దాంతోపాటు యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ కూడా ఇవ్వడం జరుగుతున్నదన్నారు. తద్వారా సంతోనాత్పత్తి గణనీయంగా తగ్గుతుందని, పిచ్చి వ్యాధి ప్రబలకుండా ఉంటుందన్నారు. కేంద్రాల్లో రోజువారీగా నాలుగు నుంచి ఐదు కుక్కలకు శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు. శస్త్రచికిత్సలు నిర్వహించిన కుక్కలను ఐదు రోజుల పాటు పర్యవేక్షణలో ఉంచుకొని ఆయా ప్రాంతాల్లో వదిలివేయడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం మగ కుక్కలకు జనన నియంత్రణ శస్త్రచికిత్సలు చేస్తున్నామని, త్వరలో ఆడ కుక్కలకు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం పట్టణ కేంద్రాల్లో ఈ కార్యక్రమం కొనసాగనున్నదని, త్వరలో గ్రామాల్లో కూడా కుక్కలను పట్టుకొని ఆపరేషన్‌లు చేయనున్నట్లు పేర్కొన్నారు.

జనన నియంత్రణ శస్త్రచికిత్సను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్, జిల్లా పశువైద్యాధికారి

75 శాతం సబ్సిడీతో గడ్డి విత్తనాలు

పశువుల మేతకుగాను 75 శాతం సబ్సిడీతో గడ్డి విత్తనాలను ప్రభుత్వం అందిస్తుందని, పశువైద్య ఆసుపత్రుల్లో విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు జిల్లా పశువైద్యాధికారి తెలిపారు. సీజనల్ వ్యాధులకు సంబంధించి పశువులకు ముందస్తుగా టీకాలు వేయడం జరిగిందని, కొంతవరకు మందుల కొరత ఉందని తెలిపారు. త్వరలో మందులు అందుబాటులోకి రానున్నాయని, గ్రామగ్రామాన ప్రత్యేకంగా క్యాంపులు ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం పెరగడంతో పశువుల్లో ఆడ పశువులు మాత్రమే జన్మించేలా సంతానోత్పత్తి చేపడుతున్నట్లు తెలిపారు. తద్వారా పాడి పశువుల సంతతి వృద్ధి చెంది రైతులు ఆర్థికంగా బలపడే అవకాశం ఉందన్నారు. అనంతరం పశువైద్య ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏడీ డా.నహా, మున్సిపల్ కమిషనర్ బలరాంనాయక్, పర్పూర్ మాజీ సర్పంచ్ సయ్యద్ అంజద్‌తోపాటు పశువైద్యులు, మండల పరిధిలోని పశువైద్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

కల్తీ టీపొడి విక్రయాలు.. ఇద్దరి అరెస్టు

కులకచర్ల పోలీసుల అదుపులో కల్తీ టీపొడి విక్రయదారులు

కులకచర్ల, సెప్టెంబర్ 26 : వేర్వేరు ప్రాంతాల్లో కల్తీ టీపొడి విక్రయాలకు పాల్పడుతున్న ఇద్దరిని పోలీసులు పట్టుకున్నారు. ఈ సంఘటన కులకచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ఎస్ఐ అన్వేశ్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం కులకచర్ల గ్రామ పరిధిలో పోలీసులు వాహనాల తనిఖీ చేపట్టారు. అదే సమయంలో బైక్‌పై రెండు బస్తాలతో వచ్చిన వ్యక్తిపై అనుమానం వచ్చి తనిఖీ చేయగా.. కల్తీ టీపొడి ఉన్నట్లు గుర్తించారు. విచారణలో అతను గండీడ్ మండల కేంద్రానికి చెందిన సురేశ్‌గా గుర్తించారు అతని నుంచి 60 కిలోల కల్తీ టీపొడిని స్వాధీనం చేసుకున్నారు. అతను ఇచ్చిన సమాచారంతో హైదరాబాద్‌కు చెందిన వెంకటప్రసాద్ ఇంటి వద్ద తనిఖీ చేయగా రెండు క్వింటాళ్ల కల్తీ టీపొడి లభ్యమైంది. ఎలాంటి అనుమతి లేకుండా నిబంధనలకు విరుద్ధంగా రసాయనాలను వినియోగించి టీ పొడిని తయారు చేస్తున్నట్లు గుర్తించారు. వారిద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

కాంగ్రెస్‌ది అధికార దహమే..

చేవెళ్లటౌన్, సెప్టెంబర్ 26 : అధికార దాహం తప్ప.. కాంగ్రెస్ పార్టీకి దేశ అభివృద్ధిపైన ఏ మాత్రం సోయి లేదని జాతీయ కార్యదర్శి తమిళనాడు, లక్షద్వీప్ రాష్ట్రాల ఇన్‌చార్జి అరవింద్ మీనన్, చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం మొయినాబాద్ మండల పరిధిలోని పెద్ద మంగళవారం గ్రామంలో బీజేపీ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా వారు హాజరై మాట్లాడుతూ.... నాయకులు, కార్యకర్తల కృషితోనే సభ్యత్వ నమోదు లో చేవెళ్ల అసెంబ్లీ ముందున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహా రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంజర్ల ప్రాష్, నాయకులు అంజన్ కుమార్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, మహేందర్, జ్ఞానేశ్వర్, నాయకులు ఉన్నారు.

పరిశ్రమల రంగాభివృద్ధికి పెద్ద పీట

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబు

మాదాపూర్, సెప్టెంబర్ 26: సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల రంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మాదాపూర్‌లోని హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో గురువారం ఏర్పాటు చేసిన అనాలిటికా అనకాన్ ఇండియా, ఇండియా ల్యాబ్ ఎక్స్‌పో, ఫార్మా ప్రో ప్యాక్ ఎక్స్‌పో 2024 కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు విచ్చేసి మెస్సె ముంచెన్ ఇండియా సీఈఓ భూపేందర్ సింగ్, ఐపీఎంఎంఏ అధ్యక్షుడు హర్షిత్ షా, ఫార్మెక్సిల్ చైర్మన్, డాక్టర్ ఎస్వీ వీరమణిలతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఫార్మాస్యూటికల్స్, లైఫ్ సైన్సెస్ రంగాలకు వనరులు ఏర్పాటు చేసేందుకు నిత్యం కృషి చేస్తుందన్నారు. భారత ఫార్మా రంగ ప్రతిష్టాత్మక లక్ష్యాలను గుర్తు చేస్తూ ప్రపంచ ఔషధ ఉత్పత్తిలో భారత్ ప్రస్తుతం 35 శాతం సహకారం చేస్తుండగా రానున్న రోజుల్లో 50 శాతానికి చేరుకోనున్నట్లు ఆకాంక్షించారు. పారిశ్రామిక మౌలిక సదుపాయాల అభివృద్ధిలో భాగంగా జీనోమ్ వ్యాలీ నాలుగో దశ వంటి ప్రత్యేక జోన్ల వృద్ధి గురించి వివరిస్తూ లైఫ్ సైన్సెస్ రంగంలో తెలంగాణ రాష్ట్రం అగ్రగామిగా నిలుస్తుందన్నారు. ఈ నెల 28 వరకు కొనసాగనున్న ఈ ప్రదర్శనలో 500లకు పైగా ఎగ్జిబిటర్లు, ఏడు వేలకు పైగా ఉత్పత్తులు, 120కి పైగా కొత్త ఉత్పత్తులు కొలువుదీరగా, 70కి పైగా దేశాల నుంచి 25 వేల మందికి పైగా విచ్చేయనున్నట్లు తెలిపారు.

బతుకమ్మ చీరలు రిటర్న్

గతేడాది వచ్చిన చీరలు వెనక్కి పంపాలని అధికారుల ఆదేశాలు

పూడూరు, సెప్టెంబర్ 26 : ప్రతి సద్దుల బతుకమ్మ పండుగ కానుకగా నిరుపేద మహిళలకు అందజేసే బతుకమ్మ చీరల పంపిణీ ఇకలేనట్లేనా...? అనే అనుమానం కలుగుతున్నది. తెలంగాణ ఏర్పాటు అనంతరం కేసీఆర్ ప్రభుత్వ హయాంలో పేద మహిళలకు బతుకమ్మ చీరలను పండుగ కానుకగా అందజేసింది. ప్రతి సంవత్సరం మాదిరిగానే గతేడాది కూడా అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం మండల కేంద్రాలకు చీరలను పంపించింది. కానీ వెంటనే అసెంబ్లీ ఎన్నికల కోడ్ రావడంతో ప్రభుత్వం చీరలను పంపిణీ చేయలేకపోయింది. ఈ చీరలు స్థానిక ఎంపీడీవో కార్యాలయాల్లోనే ఉండిపో యాయి. గురువారం పూడూరు మండల కేంద్రంలో ఉన్న గత సంవత్సరానికి చెందిన బతుకమ్మ చీరలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి తీసుకువెళ్లింది. ప్రస్తు తం బతుకమ్మ పండుగ రెండు వారాలు ఉండగా చీరలను పంపిణీ చేస్తారనుకుంటే..తిరిగి తీసుకువెళ్లడంపై స్థానిక మహిళలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత ప్రభుత్వం దసరా, రంజాన్, క్రిస్మస్ పండుగలకు చీరలు పంపిణీ చేయడంతో పేదలు కూడా పండుగలు ఘనంగా జరుపుకున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎవ్వరినీ పట్టించుకోవడం లేదని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తిరిగి చీరలను పంపించినట్లు సంబంధిత అధికారులు పేర్కొన్నారు.

వికారాబాద్ జిల్లా పూడూరు మండల కేంద్రం నుంచి గత సంవత్సరానికి చెందిన బతుకమ్మ చీరలను తీసుకెళ్తున్న దృశ్యం

భవిష్యత్‌లో కాలానికి అనుగుణమైన ఉద్యోగాలు

యంగ్ ఇండియా స్కిల్స్ వర్సిటీ వైస్ చైర్మన్ శ్రీనివాస రాజు

మాదాపూర్, సెప్టెం